# వేగవాడు

ఎ.సువర్ణ

"ఈ ఒక్క ముద్దా తినరా బాబీ.. ఇప్పుడు తినక పోతే అదిగో చూడు.. ఆ అంబాకిచ్చేస్తాను బువ్వంతా.. ఆ తరవాత నీకు బువ్వ వుండదు.. అకలితో నువ్వు బాధపడతావు," అని బెదిరించినా కొడుకు అన్నం తినడానికి నోరు తెరవకపోయేసరికి, గేటు ముందే నిల్చుని ఆకలి చూపులు చూస్తున్న అవును చూస్తూ, "అంబా, రా.. ఇంద ఈ ముద్ద నువ్వు తిను.. మా బాబిగాడికి వద్దుట.." అని చూడామణి ఆవుని పిల్చేసరికి ఆ గోమాత ఆవురావురుమంటూ చూడామణికి దగ్గరగా వచ్చి ఆమె తన నోటికందించిన పప్పన్నం ముద్ద నాలుకతో అందుకొని తిన్నది. అది చూసిన బాబిగాడికి ఎంతో సంతోషమనిపించింది.

సంతోషంగా చప్పట్లు కొడుతూ, "అంబాకో ముద్ద, నాకోముద్ద.." అని ముద్దపెట్టమని బాబీ నోరు తెరిచాడు. చూడామణి కొడుకు ముచ్చటపడినట్లుగానే, ఆవు నోటికో ముద్ద, కొడుకు నోటికో ముద్ద పెట్టింది.

"నల్లటి జెర్సీకో ఆవు కంఠానికి నెక్లెస్ పెట్టినట్లుగా గుండ్రటి గొలుసుతో గొంతు




కట్టేసినట్లు కంఠం చుట్టూతా గుండ్రటి గుర్తులు.. అందంగా పక్కగా వంగున్న వాడియైన కొమ్ములు.. అందమైన కళ్ళతో ఆకర్షణీయంగా చూస్తున్నది. ఆ చూపుల్లో బెదురు, ప్రేమ, స్నేహం, జాలి, కరుణ అని ఎన్నెన్నో సుగుణాలు చూడామణికి కనిపించాయి.

మర్నాడు కంచంలో అన్నం కలుపుకుని మూడేళ్ళ కొడుకుని చంకనెత్తుకుని చూడామణి గేట్లోకి వచ్చేసరికి అంబా వీళ్ళకోసమే చూస్తున్నట్లుగా గేటు ముందు నిల్చున్నది.

అలా రోజూ పొద్దున పదిగంటలకు బాబిగాడితోపాటు ఆవుకు అన్నం పెట్టడం అలవాటైంది చూడామణికి. ఆవు కోసం అనే అన్నం ఎక్కువగా కలుపుకొస్తున్నది రోజూ. తరవాత దానికి అన్నం పెట్టడానికనే ఓ ప్రత్యేక కంచం తయారుచేసింది. బాబిగాడికని కోసిన యాపిల్‌లో సగం ఆవుకు పెట్టింది చూడామణి. యాపిల్‌తోపాటు అరటిపళ్ళు, కాబేజీ, కారెట్, బీన్స్ లాంటి పచ్చికూరలు పెట్టింది అంబాకు. అవుకు రమ అని పేరుకూడా పెట్టింది చూడామణి.

అవును చూపించి కొడుక్కు ఆవుని గురించి పాఠం చెప్పింది తల్లి. "అవుకు మనకుమల్లే మాట్లాడ్డం రాదు. కానీ ఏదైనా కావాలంటే అంబా అనే అరుస్తుందే కానీ బాబిగాడికి మల్లే ఏడవదు.. ఆవు బాబిగాడి పప్పన్నం, పచ్చి కూరలు తిని మనకు పాలిస్తుంది. పాలు పితుక్కుని తాగి, తోడేసి పెరుగు చేసుకుని పెరుగన్నం తిని నాన్నగారిలా బాబీ బ్రిలియంట్ బోయ్ అయి బాగా చదువుకుని కార్లు, ఏరోప్లేన్లు నడుపు తాడు..." అని తల్లి చెప్పేసరికి, "అయితే నేను పాలు పితుకుతానంటూ బాబీ వెళ్ళి ఆవు పొదుగు ముందు కూర్చున్నప్పుడే రమ చూపిందని తెలుసుకుంది చూడామణి.

"హూ.. ఇప్పుడు తెలిసింది తనకు.. వట్టి గొడ్డుని మేపడం దండగని

ఊరిమీదికొదిలేశారు ఆవు సొంతగాళ్ళు'" అనుకున్న చూడామణి మర్నాటి నుంచీ ఆవుని ప్రత్యేకంగా చూడ్డం మొదలుపెట్టింది కడుపుతో వున్న కూతుర్ని పురిటికి పుట్టింటికి తీసుకొచ్చిన తల్లిలా.

"బాబీ మన రమకు పాప పుడుతుందిరా.." అని తల్లి అన్నమాటలకు బాబీకి ఒకటే ఖుషీ.. ఆ రాత్రి తండ్రి "డాడీ ఇవన్నీ అంబా పాపకు" అని తన నావీ బ్లూ షర్టు, నిక్కరు. నల్లగా తళతళా మెరుస్తూ పాలిష్ చేసిన షూ, టెడ్డీ బేర్ చూపించాడు బాబీ.

"మణీ, ఏ అంబాకు పాప పుట్టబోతున్నది," అని రాజశేఖరం అడిగేసరికి చూడామణికి నవ్వు ఆగలేదు. నవ్వుతూ "అంబా అంటే ఆవురాజే" అని భార్య చెప్పేసరికి రాజశేఖరం నవ్వేశాడు.

"ఇవన్నీ ఆవుకు పుట్టబోయే దూడకా.. హ హ హ " అని కొడుకునడుగుతూ మళ్ళీ నవ్వాడతను.

"చాల్లే.. మీ ఎగతాళీ.. చిన్నవాడు వాడికేం తెలుస్తుంది. ఆవుకు పుట్టబోయేది దూడ. నీ మాదిరిగా ఉండదు. నీ డ్రస్‌లన్నీ వేసుకునేందుకని వాడికి తెలిసేట్లు చెప్పాలేకానీ ఎగతాళీ చేస్తారా ఏమిటి?.. వాడికింత కోపం వచ్చిందో.. ఎలా బుంగమూతి పెట్టాడో..!"

తల్లిదండ్రులిద్దరూ కొడుకుని దగ్గరకు తీసుకుని ముద్దులు పెట్టుకుని వాడి అలుక పోగొట్టారు.

రోజు రోజుకి ఆవు పొట్టలోని దూడ పెరగడం బాగా తెలుస్తున్నది. ఆవు పొట్ట పెద్దదవుతూ.. దాని పొట్టమీద లోపల దూడ మూవ్‌మెంట్స్ చూసిన చూడామణికి మూడేళ్ళ ముందు తనకు కలిగిన ఆ అనుభవాన్ని తల్చుకుని పరవశించింది.

నిండు చూడితో ఆవు భారంగా అడుగులేస్తున్నది. దాని అలసట కళ్ళల్లో కనిపించింది చూడామణికి. ఈనేరోజు దగ్గరకొచ్చిందనుకుంది.. కడుపులోని భారం బయటపడేంత వరకూ భారమేగా దానికి. మనుష్యులకైతే ఏం.. గొడ్లకైతే ఏం!"

ఆ రోజు రమ అన్నం తినడానికి రాలేదు. బాబిగాడు ఆవు వచ్చేంతవరకూ ముద్ద నోట పెట్టనని మొండికెత్తుకు కూర్చున్నాడు. చూడామణికి ఏం చెయాలో పాలుపోలేదు. పనిమనిషిని పిల్చి ఆవు ఎక్కడున్నా వెతికి తీసుకురమ్మన్న దాని చంకెక్కాడు తను వెతుకుతానని.

వెళ్ళిన అయిదు నిమిషాలకే అప్పలమ్మ కంగారుగా పరిగెత్తుకుంటూ వచ్చి, "అమ్మా.. అమ్మా.. వెనకున్న ఖాళీస్థలంలో ఆవు పడుకుని ప్రసవవేదన పడుతున్నదమ్మా.." అని అది చెప్పినదానికి చూడామణి కంగారు పడిపోయింది.

పట్నంలో పెరిగి డిగ్రీ చదువుకున్న నాకు ఆవుకు ప్రసవం ఎలా జరుగుతుంది. దానికి ప్రసవం ఎవరు చూస్తారన్న ఆలోచనతో, "అప్పలమ్మా ఆవుని ఆస్పత్రికి తీసికెళదామా"అని అడిగాను.

"అదంతా మనకెందు కమ్మా.. ఆ ఆవు మా ఇంటి పక్కనున్న చంద్రయ్యదే.. నే వెళ్ళి ఆడితో చెప్తాను. వాడి ఆవు సంగతి ఆడే చూసుకుంటాడులే అమ్మా.." అన్న అప్పలమ్మ వెళ్ళాక చూడామని ఆలోచించింది.

నాకా ఆలోచనే రాలేదు. చూడిగా వన్న ఆవుని మేపడం దండుగ అనుకున్నవాళ్ళు ఈనాక ఊరి మీదికి వదులుతారా.. ధనం సంపాదించిపెట్టే కామధేనువు ఇప్పుడు వాడిపాలిట ఆవు.. " కానీ కాసేపటికే అప్పలమ్మ వచ్చి చెప్పిన విషయం నాకు గాభరా కలిగించింది.

"ఆవుకు ప్రసవం అవలేదమ్మా. దూడ అడ్డం తిరిగినట్లుగా వుంది."

"మీరా చంద్రయ్యకు చెప్పలేదా. నువ్వు...?"

"లేదమ్మా ముందు మీకు చెప్పి పోదామని వచ్చాను..!"

"సరే.. సరే తొందరగా వెళ్ళి ఆ చంద్రయ్యని తీసుకొచ్చి ఆవుని ఆస్పత్రికి తీసికెళ్ళమను.. అంట్లు తరవాత తోముచ్చులే" అని దాన్ని పంపిన కాసేపటికే దాని వెనక ఓ గుంపే వచ్చింది, దానితో..

"అయ్యయ్యో.. రోజుకు పాతిక లీటర్ల పాలు పితికే ఆవుకేం వచ్చిందిరో దేముడో.. " అని కుయ్యో మొర్రో అనే ఆమె తన వెనకున్న ఓ ఆసామిని ముందుకు తోసి, "ఓ దొరసానమ్మో.. ఆ ఆవు ఈయనదే.. పైసలు లేక ఆస్పత్రికి ఆవుని తోలుకెల్లలేకపోతున్నా" డంటూ మొరపెట్టుకునేసరికి తన దగ్గరున్న రెండొందల రూపాయిలు వాడి చేతిలో పెట్టి, "తొందరగా ఆవుని ఆస్పత్రికి తీసికెళ్ళు.." అని తొందరచేసింది చూడామణి.

"డాక్టరుగారు ఇక్కడకు రారమ్మ. ఆవుని టెంపోకో, లారీకో ఎక్కించి మేమే ఆస్పత్రికి తీసికెళ్ళాలమ్మా.. అందుకే పైసలు చాలవమ్మా.. " అని చంద్రయ్య అనేసరికి చూడామణి తను ఉండీలో దాచుకున్న పైసలు, బాబీ పిగ్గీ బాంకులో వేసిన పైసలు అంతా చేర్చినా మరో వంద రూపాయలకన్నా ఎక్కువ లేవు. అవి చంద్రయ్య చేతిలో పోసి, "వూ.. తొందరగా వెళ్ళవయ్యా" అని పంపింది.

కానీ ఎంతసేపైనా డాక్టరు దగ్గిరికి రమని తీసుకుపోలేదు.. చంద్రయ్య జాడ అసలే లేదు.

చాలాసేపైన తరువాత చంద్రయ్య కల్లుపాకల్లో పీకల వరకు తాగి పడున్నాడన్న వార్త మోసుకొచ్చింది అప్పలమ్మ.

"నాకు ఏం చెయ్యడానికి తోచక కాళ్ళు చేతులు ఆడలేదు."

"దుర్మార్గుడు,, పాపిష్టి వాడు. పాపం ఆవు ఈనలేక చావుబతుకుల్లో వుంటే, వీడికి తాగుడు కావాల్సి వచ్చిందా.. ఇప్పుడు వాడిని తిట్టుకుంటూ కూర్చున్నందువల్ల ఏం ప్రయో జనం


100% AYURVEDIC PRODUCT

గ్యాస్ట్రబుల్‌తో బాధపడుతున్నారా?
మలబద్ధకము తో
ఇబ్బంది పడుతున్నారా?
కడుపునొప్పి మొదలగు జీర్ణశక్తికి
సంబంధించిన వ్యాధులకు అనేక
సంవత్సరముల నుండి
ప్రయోగములు చేసి చంద్రికా వారిచే
తయారుచేయబడినటువంటి
అతి ఉత్తమమైన ఆయుర్వేద మందు

క్యాప్‌జైమ్
చూర్ణము




జీర, ఇంగువ, సైంధవలవణం, యవాక్షారము, ఇసఫ్‌గోల్, మారీచము మొదలగు అనేక రకములైనటువంటి అతి ఉత్తమమైన ఆయుర్వేద మూలికలతో తయారు చేయబడినది.

ఈ క్యాప్‌జైమ్ చూర్ణమ్ తీసుకొనుట వలన ఎటువంటి సైడ్‌ఎఫెక్ట్స్ రావు

మార్కెట్ చేయువారు
రామా మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ & కో.
పార్కురోడ్, విజయవాడ - 1. ఫోన్: 2424133.

లేదు...ముందు నా రమని రక్షించాలి.. అని తిట్టుకున్న చూడామణి ఆలోచించి.. ఆలోచించి 'బ్లూక్రాస్'కు ఫోన్ చేసింది.

"డాక్టర్.. డాక్టర్ నా రమని... ఆవు డాక్టర్ ఆవు... కనలేక చావుబతుకుల మధ్య పోరాడుతున్నది. మీరు వెంటనే రావాలి.. అని ఏడుపు గొంతుతో ఫోనులో చూడామణి చెప్పిన మాటలకు అటునుంచి డాక్టర్ "డోంట్ వర్రీ మేడమ్.. మేము ఇప్పుడే వచ్చేస్తున్నాము.. మీ అడ్రసు చెప్పండి.. అన్న డాక్టర్ చూడామణి చెప్పిన అడ్రసు రాసుకుని ఆవుని రక్షించడానికి బయలుదేరాడు.

అయిదే నిమిషాలలో తెల్ల రంగు పెయింట్ చేసి నీలం రంగు బోర్డరు వేసిన వాన్ వచ్చింది. డాక్టరు ఆవుని పరీక్ష చేసి, "మీరేం కంగారు పడకండి మేడమ్.. దూడ అడ్డం తిరిగింది. మేము ఆవుని ఆస్పత్రికి తీసికెళ్ళి ఆపరేషన్ చేసి దూడను బయటకు తీస్తాము.. అని చూడామణికి ధైర్యం చెప్పిన డాక్టరు.. ఆవు ఓనరు మీరేనా.. లేక.. ?" అని అడిగిన డాక్టరుతో, "ఆ విషయా లన్నీ నేను చూసుకుంటాను డాక్టర్, ముందు నా రమని కాపాడండి.." అని అన్నది చూడామణి.

క్రేన్‌లాంటి దానితో ఆవుని తేలికగా ఎత్తి వాన్‌లో పడుకోబెట్టి, ఆవుని ఆస్పత్రికి తీసికెళ్ళిన గంట సేపటికి వాకిట్లో గందరగోళం విని పించి చూడామణి బయటి కొచ్చింది.

చంద్రయ్య లబోదిబోమంటూ నోటిమీద పొట్టమీద కొట్టుకుంటూ " నా ఆవు.. నా ఆవు.." అని అరుస్తూ నిలబడి వున్నాడు. వాడికి రెండు పక్కలా వాడి కల్లు దోస్తులు నలుగురైదుగురున్నారు.

"పాలు పితికే ఆవుని దొంగిలించు కొచ్చిందీవిడ.. న్యాయం మీరే చెప్పండి.." అని కట్టుకున్న గళ్ళ లుంగీ వూడిపోతున్నా పట్టించుకోకుండా వాళ్ళలో ఒకడు అరిచాడు. వాళ్ళు చేసే గోలకు చుట్టుపక్కలున్న ఇళ్ళల్లోని వాళ్ళందరూ బయటికొచ్చి చోద్యం చూస్తున్నారు.

"ఆవు ఎక్కడికీ పోదు. ప్రసవానికి ఆస్పత్రికి పంపించిందీమె.. ఒకటి రెండు రోజుల్లో ఆవు దూడ రెండు మీ ఇంటికొచ్చేస్తాయి.. ఇప్పుడిక్కడ గొడవపెట్టకుండా వెళ్ళిపొండి.." అని పక్కింటాయన సర్ది చెప్పినా వాళ్ళు వినిపించుకోలేదు.

చూడామణి భయంతో గడ్డకట్టుకుపోయింది.

"ఏం మాటలు చెప్తారు సార్.. మా ఆవును ఈమె ఆసుపత్రికి పంపిందంటే ఎవరైనా నమ్ముతారా సార్.. మా ఆవును.. అని మా ఆవు" అని పదే పదే అన్నాడు చంద్రయ్య.

"మీరందరూ చెప్పే కబుర్లు నమ్మేందుకు మేము చెవుల్లో పూలు పెట్టుకోలేదు సార్.. పదివేల రూపాయలాయమ్మను అక్కడ పెట్టమనండి ముందు.. లేకపోతే మేము ఏం చేస్తామో మాకే తెలీదు దొరా.."

అంతకు ముందే ఎవరో పోలీసులకు ఫోను చేసినట్టున్నారు. ఓ కానిస్టేబులు సైకిలు మీదొచ్చి దిగాడు ఆపద్బాంధవునిలా.

భయంతో ఉన్న చూడామణికి ధైర్యం చెప్పిన కానిస్టేబుల్ "అమ్మా పొద్దుటినుంచి ఆవు కనిపించక చంద్రయ్య బెంగపెట్టుకున్నాడు. పాపం.. నాలుగైదు వందలుంటే ఇచ్చి పంపించండి.. అన్న కానిస్టేబుల్ మీద పట్టరానంత కోపం వచ్చింది చూడామణికి.

'పొద్దుట నుంచీ ఆవు కనిపించక బెంగపెట్టుకోవడం ఏమిటి? ఆవు చావుబతుకుల్లో వున్నా పట్టించుకోకుండా, నేనిచ్చిన డబ్బులతో



## స్వప్నంలోనే! కొంచెం చేసిపెట్టు!

'జాన్‌షీ' చిత్రంలో రెండు గుడ్డ పీలికలతో (దీన్ని బికినీ అని చెబుతుంది లెండి) నటించిన సెలీనాజైట్లీ విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. అంతవరకూ బాగానే ఉంది. 'ఆ పాట హీరోగారి స్వప్నంలో వస్తుంది కాబట్టి అలా ఎక్స్‌పోజింగ్ కనిపించడంలో తప్పేమీ లేదు' అని స్టేట్‌మెంటిచ్చిన సెలీనా వెంట ఇప్పుడు వెంటపడే నిర్మాతలందరూ తమ సినిమాలో ఓ హాట్ సన్నివేశం కూడా ఉంటుందని కూడా చెబుతున్నారట. ఎందుకని అని అడిగితే హీరోగారి కలలో ఆ హాట్ సన్నివేశం వస్తుంది. అందుకే తప్పకుండా నువ్వే నటించాలి అని పళ్ళికిలిస్తున్నారట. వారికి సమాధానం చెప్పలేక సెలీనా నానా తంటాలూ పడుతోందట.

పీకలవరకూ తాగొచ్చినవాడికి పాపం అంట. పాపం.. మనసులోనే విసుక్కున్న చూడామణి.. ఇప్పుడు నాదగ్గరేం డబ్బుల్లేవు. మా వారు కూడా ఊళ్ళో లేరు.. '' అన్న చూడామణితో వాళ్ళేదో అనబోతూండగా ఫోను మోగడం వలన చూడామణి 'థాంక్ గాడ్'.. అని లోపలకెళ్ళి ఫోన్ తీసి చెవిదగ్గర పెట్టుకుని 'హలో' అంది.

"అమ్మా నేను బ్లూక్రాస్ నుంచి డాక్టరుని మాట్లాడుతున్నాను. ఆవుకు ఆపరేషన్ చేసి దూడను బయటకుతీశాము.. ఆవు దూడా రెండు క్షేమం.. ఒకటి రెండు రోజుల్లో రెండింటినీ ఇంటికి తీసికెళ్ళొచ్చును...'' అన్న సంతోష సమాచారం వినడానికి వాకిట్లో చంద్రయ్య లేడు.

మర్నాడు పొద్దున బాబీని తీసుకుని ఆటోలో బ్లూక్రాస్‌కి వెళ్ళింది చూడామణి. అక్కడ బిడ్డని నాకుతూ పడుకున్న రమని చూడగానే వాళ్ళిద్దరికీ అంతులేని ఆనందం కలిగింది. అవుకు అంతే ఆనందం కలిగింది. దాని ఆనందాన్ని చూపిస్తున్నట్టుగా రమ దగ్గరగా వచ్చి చూడామణిని కృతజ్ఞతగా చూస్తూ చేతిని నాకింది. దాని కళ్ళలో తనని కాపాడినందుకు కృతజ్ఞతను చూపింది చూడామణి. దూడను చూసింది. తల్లిలానే నల్లగా వుంది.. ఆకర్షణీయమైన చూపులు.

"అమ్మా బుల్లి అంబా ముద్దుగా వుందమ్మా.. అంబాకు చాక్లేట్ పెడతానమ్మ. ఇయ్యి..'' అని హేండ్‌బాగ్ లాగుతున్న బాబిగాడ్ని ''బాబీ దూడ నిన్న సాయంత్రమేగా పుట్టింది.. అది చాక్లేట్ తింటే దాని బుల్లి బొజ్జకు నొప్పి వస్తుంది. ఆ తరువాత డాక్టరు దానికి ఇంజక్షన్ వేస్తే ఇంకా నొప్పి పుడుతుందమ్మా.. ఇప్పుడది అమ్మ దగ్గర పాలు మాత్రమే తాగుతుంది..'' అని చెప్పి కొడుకు ప్రయత్నం మానిపించింది తల్లి.

"అమ్మా బుజ్జిదూడనెత్తుకుంటానమ్మా!''

"వద్దు, నాన్నా నువ్వు మొయ్యలేవు.. కూర్చో నేను ఎత్తుకుని నీ ఒళ్ళో పడుకోబెడతాను..'' అన్న చూడామణి దూడను మెల్లిగా ఎత్తి కొడుకు ఒడిలో పడుకోబెట్టింది.

బాబీ దూడ ఒళ్ళంతా ప్రేమగా నిమిరాడు. అది ప్రేమగా వాడి చేతులను నాకింది. కాసేపటికి వాడి ఒడిలోంచి దూకి ఛెంగు ఛెంగున గంతులేసుకుంటూ తల్లి వెనక్కి వెళ్ళి దాక్కుంది. ఓ నిమిషం దూడ ఎలాగో చూసి తరవాత అర్థం అయినట్లు ఛెంగున దూకుకుంటూ బాబిగాడి దగ్గరకొచ్చి కాలు నాకి మళ్ళీ పరిగెత్తుకుంటూ తల్లి దగ్గరకు వచ్చింది.

మళ్ళీ బాబీ తల్లి కుచ్చెళ్ళలో తల దాచుకుని.. "అయిస్.. ఫైస్..'' అనేసరికి దూడ మళ్ళీ పరిగెత్తుకుంటూ బాబిగాడి దగ్గరకొచ్చింది.

అలా వాళ్ళిద్దరూ దాగుడుమూతలాడడం చూడామణికి ఆశ్చర్యాన్నే కలిగించింది. 'పుట్టి పూర్తిగా ఒక రోజు కూడా కాలేదు... దూడకిన్ని తెలివితేటలా...

"అమ్మా, ఇది బోయా, గాళా ?'' అని కొడుకు అడిగిన ప్రశ్నతో చూడామణి ఆలోచించడం మానేసి, అప్పుడక్కడికి ఆవుకు మేత పట్టుకొచ్చినవాడిని కొడుకు అడిగిన అదే ప్రశ్న అడిగింది చూడామణి.

"కోడెదూడమ్మా..'' అని వాడు చెప్పినదాన్ని.. బోయ్‌రా, బాబీ..'' అని చెప్పింది కొడుక్కుతల్లి.

"ఓ... తమ్ముడు... తమ్ముడిని నేను బుజ్జీ అని పిలుస్తాను.

అమ్మా, బుజ్జీ దూడను మనింటికి తీసికెళదాం..'' అని పేచీపెట్టాడు బాబీ.


"వద్దమ్మా.. బుజ్జిగాడు చిన్న పాప కదమ్మా.. పసిపాపలు వాళ్ళమ్మను వదిలి రారురా బాబీ.. అమ్మ కనిపించకపోతే గుక్కపట్టి ఏడుస్తారు. అప్పుడు మనం సముదాయించలేమురా బుజ్జీని.. '' అని కొడుక్కు సర్ది చెప్పి కొడుకుతో ఇంటికొచ్చింది చూడామణి.

ఆ రాత్రి అమ్మా కొడుకులిద్దరూ రాజశేఖ రాన్ని నిద్రపోనియ్యలేదు. ఇద్దరూ ఒకరి తరువాత ఒకరు ఆవుదూడ పురాణం వినిపించారు.

.. రాజీ, దూడ పుట్టిన ఒక రోజులోనే దానికి దాగుడు మూతలు ఆడడం వస్తుందా?'' అని భార్య అడిగిన ప్రశ్న భర్తకు చికాకుని తెప్పించింది.

"ఖర్మ.. ఖర్మ'' అని రాజశేఖరం నుదుట కొట్టుకుంటూ ''ఇద్దరికిద్దరే, ఒకరికి ఆవుపిచ్చి, ఒకరికి దూడపిచ్చి ఒకరికీ పట్టుకుంది..'' అని విసుక్కున్న రాజశేఖరం. "నన్ను విసిగించకండి. నాకు నిద్రవస్తోంది.. ఇంకేం మాట్లాడకుండా పడుకోండి..'' అని అతను పక్కకు తిరిగి పడుకున్నాడు.

తరువాత వరసగా రెండు రోజులు చూడామణి 'బ్లూక్రాస్'కు ఫోను చేసి ఆవు దూడ క్షేమసమాచారాలు తెలుసుకుంటూనే వుంది. మూడో రోజు ఫోను చేసినప్పుడు చంద్రయ్య ఆవు దూడలను తోలుకెళ్ళాడని చెప్పారు.




ఆవును దూడను చంద్రయ్య పాలు పితకడానికి అటుగా తీసికెళుతూండడం చూసిన బాబీ, చూడామణి ఇంట్లోంచి గబగబా గేట్లోకొచ్చారు. ఆవు దూడ కూడా వీళ్ళను చూసి ఆగి వాళ్ళ దగ్గరకు రావాలని చూశాయి.

"ఇప్పటికే ఆ భజగోవిందంగారింట్లో పాలు పితకడానికి వెళ్ళేందుకు ఆలస్యం అయిందని వాళ్ళు తిడతారని నేను భయపడిపోతూంటే..! అక్కడా ఇక్కడా దిక్కులు చూస్తూ కూర్చోక తొందరగా నడు..''అని చంద్రయ్య గోమాత తాడుతో ఒంటిమీద వేసిన దెబ్బను లెక్క చెయ్యకుండా 'రమ' అని తనకు పేరుపెట్టిన చూడామణికి దగ్గరగా ఆవు, బుజ్జిగాడని పేరుపెట్టిన బాబీ దగ్గరగా దూడ వచ్చాయి.

చూడామణి తనింట్లోంచి తెచ్చిన అరటిపండు ఆవు నోటికందిస్తే అది పండు తిని చూడామణి చేతిని అభిమానంగా నాకింది. దూడ బాబిగాడి చుట్టూ పరుగులు పెట్టింది. తను వాడితో ఆడిన దాగుడుమూతలు గుర్తుకు తెచ్చుకుని, . బాబీ దాన్ని పరిగెత్తి పట్టుకున్నాడు.

"ఓ .. నోరులేని జీవాలకింద ప్రేమా..'' అని ఆశ్చర్యపడింది చూడామణి.

ఇంకపైన బాబీ బుజ్జీతో ఎక్కువసేపు ఆడుకునేందుకు వీలుపడదు. పాలు పితకడానికి ఇటు నుంచి తీసికెళ్ళే చంద్రయ్య కాసేపు దూడతో ఆడుకోనిస్తున్నాడదే గొప్ప సంగతి.

"అమ్మా తమ్ముడొస్తున్నాడు..'' అన్న కొడుకు పిలుపుకు చేతి నిండుగా అరటిపళ్ళతో బయటికొచ్చింది చూడామణి.

గోవుమాలక్ష్మి రోజూ వచ్చినట్లు చూడామణి దగ్గరకు రాలేదు. అక్కడే నిల్చుని జాలి చూపులు చూస్తున్నది. కాంతివంతమైన ఆ చూపుల్లో విరక్తి..

.. దూడను కిందకు దించు చంద్రయ్యా.. మేమిద్దరమూ దాగుడుమూతలాడుకుంటాం..'' అని బాబీ చేసే గోల భరించలేక చంద్రయ్య నిదానంగా దూడను కిందికి దించి నిలబెట్టాడు. రోజూలా అది ఛెంగుఛెంగున గంతులెయ్యడం లేదు. బాబీతో దాగుడు మూతలు ఆడడానికి పరిగెత్తుకు రాలేదు. నిలబెట్టినచోటే నిలబడుంది.

"కమాన్ బుజ్జీ.. అని పిల్చిన బాబీ దగ్గరకు పరిగెత్తుకు రాలేదు. చెక్క కాళ్ళు ఎలా పరిగెడతాయి. చెక్కకాళ్లతో దూది గడ్డితో స్టఫ్ చేసిన దూడ అని బాబిగాడికి తెలియక పోయినా ఆ ఆవుకు తెలుసు.

"బుజ్జీ అయిస్, ఫైస్.. జంప్ చేసిరా.. నేనెక్కడున్నానో కనిపెట్టు..'' అంటున్న బాబీని కన్నీళ్లతో చూస్తు న్నది రమ.. గోవుమాలచ్చి.

*